# పట్టుచీర

## 1

సుశీలారేణకా చీరల ప్రదర్శన జరుగుతున్నాదనీ, పండగ సందర్భంగా, యాభై శాతం తగ్గిస్తారనీ. దినపత్రికలో పడిన ప్రకటనచదివి, పెళ్లి చూసినచ్చినవి వుంటేతెచ్చుకుందామని వెళ్లారు. పట్టుచీరలు చూస్తున్నారు. ఒకచీర కంటికి నదరుగా వుంటే పైకితీసింది సుశీల.

ఈఅంచు పేరేమిటి? యేమనిపిలుస్తారు. అని రేణకాకి చూపుతూ అడిగింది,

దానిని అత్తాకోడలంచు అంటారు అన్నది రేణక.

ఇది. అని అందమైన నూలు చీరసాదాది చూపించి "పేటంచు. అదిమామిడంచు"

అది? అనడిగింది మరొకటి చూపుతూ

రుద్రాక్ష అంచు అదిగోరంచు. అని తానే మరొక చీర చూపింది రేణుక.

"అత్తాకోడలంచు అని యెందు కంటారు?"

యెరుపు ఆకుపచ్చారంగులు వ్యతిరేకవర్ణాలు పట్టుచు తెల్లనివాసికి, ఒకవేపు యెర ని జరీ అంచు, మరోవేపు ఆకుపచ్చజరీ అంచు వేయగానే, ఆకర్షించి త్వరగా అమ్ముడుపోతాయి. అంతకు ముందు ఖద్దరు ధోవతులకీ వుత్తరీయాలకీ చీరలకీ గూడా యిలాగే జరీఅంచులు వేసేవారు, హుందాగా ఆకర్షవంతంగా వుంటాయి వుత్తరీమడత పెట్టివేసుకుంటే రెండంచులూ పక్కవక్కగా కనబడి హోదా చెప్పలి. నేతచీరలు ఆకుపచ్చచీరకి యెర్రంచు, యెర్రచీరకి ఆకుపచ్చ నేసేవారు

సాలెవారు, వాటినిపేటంచు చీరలు అంటారు. లక్ష్మి సరస్వతు లను అత్తకోడలూ అంటారు. వ్యతిరేకము, ఇద్దరికీపడదు అని అర్థమొచ్చి నవ్వుతారు.

సంగీతశాస్త్రంలోనూ అంతే మిత్రిరాగాలు, ఖరహర ప్రియు, కోకిల ప్రియః రుద్రప్రియ అని వుంటాయి. రాగమాలి కలో అలాగేనాడితారు నువ్వు చీరకొంటావాలేదా? పోదామా, లేటౌతున్నది ఒంటిగంట దాటింది.

ఈచీరప్యాక్ చేయమనండి అన్నది సుశీల

తెల్లపట్టుచీర విప్పిచూపి మడతలుపెట్టి ప్యాక్‌చేశాడు సేల్స్‌మాన్.

జాకట్టుకు యేమిమ్మిన్నారు? అనడిగాడు

ఆకుపచ్చ అంచువున్న తెల్లపట్టుముక్క

2

తల్లిలేన వాడిన పార్ట్నర్‌గా తెచ్చుకుంటే కోడంట్రికం వుండదు అన్నది పుష్ప

అడపడుచు వుంటేనో? అగినవ్వింది నీలిమ

అన్నదమ్ములున్నా లాభించదు, అన్నది ఫుల్లాబ్జాక్షి

ఇహపెళ్లైనట్టే అని నవ్వింది భాగ్యలక్ష్మిఅమ్మమ్మ

చదువులు వెలిగిస్తున్నారుగాదటే మనమగాళ్లరాలా. షద్యోగాలుమీకోసం కేటాయిస్తున్నారు మాకాలంలో పెద్దలే సంబంధాలు చూసి పెళ్లిళ్లు చేసి పంపేస్తే యెటువంటి వాడితో

82337
శ్రీకాకుళం



క్రైనా వేసుతూ పిల్లల్ని కనేవాళ్లం చేతనైతే నెగ్గుకువచ్చేది. లేవా వేరుపడితే మేలురామగడా అని వేరుండేది మీకు స్వయం వరం, ప్రేమవివాహం కావాలి. కావాల్సినంత అవకాశమున్నది యెన్నుకోండే, తగినవాడినే యెన్నుకోండి, అసలునైజం తర్వాత తెలుస్తుంది అని చేతులు తిప్పుతూనవ్వింది నాయు నమ్మ రామసీత.

అవ్వపేరు ముప్పలన్ను యెట్లాచేసుకున్నాడబ్బు కల్పిం చాల్సిందే, అని తల తాటించింది మేనత్త కామేశ్వరమ్మ.

గోష్ఠిముగిసిం ఆడపిల్లలు కలకలానవ్వి వెళ్లిపోయారు.

3

తెల్లపట్టుచీర అత్తాకోడలంచుది కట్టి యెంబ్రాయిడరీ అంచు పట్టుబౌజ్‌తొడిగి రిసెప్షన్‌కి బయుదేరింది రేణుక.

వాకిట్లో ఆటో ఆగింది. కిటికీలోంచి చూసింది రేణుక. దామోదరం తల్లీ దిగుతున్నారు. వెనకాలే మరో ఆటోవచ్చి ఆగింది రేణుక విసుగునణిచి పెట్టి వెళ్లి వీధితలుపు తీసింది, జనులు సంచీలూ పెట్టెలు పట్టుకుని లోనికివేంచేశారు. దామో దరం రెండు బుట్టలు పట్టుకుని లోపలికొచ్చాడు.

కుర్చీల్లో కూచోబెట్టి జనులను పరిచయం చేశాడు దామోదరం,

మాఅమ్మా నాచెల్లెలూ వీళ్లు నా అన్నాయిపిల్లలు వీళ్లు చెల్లి పిల్లలు వీళ్ళు మాచిన్నమ్మమ్మ మనసుడు మనమరాలా పిల్లలకు శలవుల్లోయెక్కడికైనా వెళ్ళిరావటం అలవాటు. వీళు

పుణ్యస్థలాలు చూసి వస్తున్నారు. పెద్దాసుపత్రిలో పరీక్షలు చేయించుకుని, వైద్యం చేయించుకుని వెళ్తారు. వాళ్లేవండుకు తింటారు. చిన్నయిబ్బంది పెట్టరు పప్పు బియ్యం నెయ్యితెచ్చుకున్నారు.

తనని వాళ్లకి పరిచయం చేయక పోవటం గమనించింది రేణుక.

వారం తిరక్కముందే. అంతరి స్వభావం తెలిసిపోయింది రేణుకకి ముఖ్యంగా అత్తగారు, ఆకాశంనించి వూడిపడినట్టు మాట్లాడింది.

పిల్లల్లో ఒక పన్నెండేళ్ళ అమ్మాయి చనువుగా ప్రేమగా వున్నది, జడ వేస్తూ అడిగింది రేణుక.

సంగీతం నేర్చుకోలేదూ పేరీ? ఇరుగుపొరు గమ్మాయిలు యేమై అల్లుతున్నా, కుట్టుతున్నా! ఆదేమిటి బావుంది నాకు కూడా నేర్పరూ అని అడిగి నేర్చుకోలేదూ. ఇదిచాలా సులభం దీనిపేరు యకార్డియన్‌కాన్వెంటులో చదువుతున్నప్పుడు శని ఆదివారాల్లోక్లాసెస్‌కి అటెండై నేర్చుకున్నా దీని పేరు డబుల్ రీడ్స్‌హార్మొనీ, పక్కింటి ఆమె నేర్పింది ఇదిసెల్లో, ఇదివాయులీనం, ఇదక్వీన్ యెంబ్రాయిడరీ. ఇదిక్రాస్‌స్టిచ్. ఇది కచ్‌వర్క్ లేడీస్‌క్లబ్‌లో మెంబరై నేర్చుకున్నా ఇది రోలర్‌స్కేటింగ్‌కివాడేది వుమన్స్‌వెల్‌ఫేర్ సెంటర్లో కుట్టుయంత్రం వాడటం నేర్పుతారు. లయెన్సెస్‌క్లబ్‌లో నేర్పుతా. అంటూ పేడీకుతూహలంగా చూస్తూ అడిగినవన్నీ చెప్పింది, వాయించి చూపించింది.

ఆది సాయంకాలం అత్తగారక్కడే పేముకుర్చీలో కూచుని యిందతా వింటూచూస్తున్నాది. మనవమర్నా నోరు విప్ప

నీయలేదు. పమిటసర్దుకుంటూ చేయి తిప్పుతూ తానే జవాబిచ్చింది.

దానిపేరు కృష్ణవేణి. అలాగే పిలవాలి, యెవరింటికీపోదు పోనీయం,

ప్రైవేట్‌గా పరీక్షరాయిస్తారా, బడికెళ్ళదా?

బడికివెళ్తుంది. తలొంచుకుని యింటికి వచ్చేస్తుంది, యెటూ చూడదు, ఇంటికి వచ్చేస్తుంది.

వాహనాలు అడ్డురావూ? కాలిబాట మీదే నడుస్తుందా? అలా అయినా రోడ్డుక్రాస్ చేయాలే అప్పుడైనాతలెత్తాలి. అని నవ్వింది రేణుక,

రెండురోజులతర్వాత పద్నాలుగేళ్ల అబ్బాయి, అల్మార్లా బీరువాలూ తీసిచూస్తూ, ఛెస్‌బోర్డుచూశాడు. అది తెచ్చి రేణుకకి చూపిస్తూ, మీకిది ఆడటం వచ్చా? అనడిగాడు రేణుకని రేణుక అతనికి వరసకు అత్త అవుతుంది,

మీరు అనక్కర్లేదు నన్ను నీకువచ్చా అత్తా అనాలి. అని నవ్వుతూ తీసికెళ్ళి బల్లముందుకూర్చోబెట్టి, చదరంగబల్ల ముందుంచింది పావులడబ్బా తెచ్చి అమిర్చింది రేణుకా, ఇద్దరూ ఆడుతున్నారు,

ఆ అబ్బాయి చిన్నపోటీలకి వెళ్తూవుంటాడు,

ఆటబాగావచ్చు ఆంటీ నీకూ. పెద్దపోటీకే వెళ్ళొచ్చు. గెలుస్తావు. వాళ్లే ఇన్‌వైట్‌చేస్తారు పిలిస్తే, అంటున్నాడు.

వాకిట్లోనించి యింట్లోకి వస్తున్న అత్తగారు చూసింది నాగా! ఇప్పటినించే సీకంటె పెద్దవాళ్ళతోనూ ఆడదానితోనూ,

ఆడుతున్నావు? ఇరుగుపొరు గబ్బాయిలు నీలాంటి వాళ్ళెంద లేదూ. క్రికెట్ ఆడుకోపోయి ఆపక్కింటిపిల్లలు ఆడుతున్నారు. అని గదమాయించి లేవదీసింది. వాడులేస్తూ అన్నాడు.

ఆంటీ క్రికెట్ గూడా ఆడుతుంది గ్రాండ్ మా నిన్న ఆమై దానంలో నేనూ చంద్రి. సురేష్, ప్రదీప్ కృష్ణవేణి అంతా ఆడాము అప్పుడు నువ్వు గుడికి వెళ్లావు ఆంటీకి బాగా బాటింగ్ వచ్చు. బంతికోయి అల్లంత దూరానపడుతుంది. అని నవ్వి చెయ్యివదిలించుకుని వీధిలో కెళ్ళిపోయాడు.

ఘడక్రతో కొడితే అల్లంత దూరానపడక దగ్గర ప తుందా బంతి అని తలతాటిస్తూ మూతివిరుస్తూ అత్తగారూ వెళ్ళిపోయింది దొడ్డివేపు.

మరికొన్ని రోజులు గడిచేలోపల మరింత సైకాలజీ తెలిసింది రేణుకకి. పనిమనిషిరాలేదని రేణుక పనులన్నీ గబగబా చేసుకున్నాది. గిన్నెలుతోమి బోర్లించింది ఇల్లుచిమ్మిపోయి గుడ్డలుతకి ఆరేసి వచ్చింది. పిల్లలకి తలదువ్వింది. జడలు వేసింది, ఒకపిల్ల తనజడ బిగుతుగా వేసిందని గునిసింది అత్తగారు ఆపిల్లజడ విప్పిమళ్లా జడల్లుతూ ముద్దుచేసింది,

అందరికి పళ్లెలూ గ్లాసులూవుంచి, వడ్డన చేస్తున్నది రేణుక,

దానికి పిల్లి పిత్తు కంచం పెట్టావుట అది వాకిరాదట. పెద్దవళ్లె మేకావాలిట అని దగ్గర్కూంచుని వళ్లెంతీయించి, పెద్ద ప్లేటుపెట్టించి వడ్డన చేయించింది.

రేణుక అత్తగారు వాడిన పదాలకి నవ్వుతూ ఆమె చెప్పి నట్టేచేసింది, దగ్గరేనుంచుని మారువడ్డించింది.

మర్నాడు రాత్రి వచ్చింది. ఆరుబయట చెట్టుకింద చాప కూచుని రేణుక లైబ్రరీనించి తెచ్చిన పుస్తకం చదువుతున్నది. చెట్టుకొమ్మకి దీపం వేలాడుతున్నాది. నోట్సురాసుకుంటున్నది.

మెల్లిగా అత్తగారు వచ్చింది, యెదురుగా చాపమీద కాళ్లు జాపికూచున్నది,

యేమిటి చదువుతున్నావు. భాగవతమా? గజేంద్రమోక్షమా పైకి చదువు. అన్నది.

భాగవతంగాదండీ, నేను డాక్టరేట్ తెచ్చుకోవాలి, థీసిస్ వ్రాయాలి, అందుకని గ్రంథాలయంనించి పుస్తకాలు తెచ్చుకున్నా పూర్తికావచ్చింది. నావుపకార వేతనం ఆగిపోతుంది అడబ్బుతో కావల్సినవి కొంటున్నానా లేదా చూస్తారు. స్వంత డబ్బు వెచ్చించాల్సి వస్తుంది. ఇది తెలుగన్నా గాదూ, అన్నది రేణుక.

అండీ అనటమెందుకూ అత్తయ్యా అనలేవూ? అన్నది ఆవిడకి బి.పి. వున్నది. నిద్రబట్టదు. రాత్రికి ఫలహారం చేస్తుంది అది త్వరగా అరిగిపోయివడిదాటాక నిద్రరాదు. అందుకని మాటలు కలిపింది. రేణుక రాసుకుంటూ మధ్యమధ్యతలెత్తి వింటున్నాది.

తన మస్త్లీ సర్కిల్ ఆగిపోయేముందు వచ్చినబాధలూ తనకోడలికి కాన్పులేకపోవటం. మనమరాలు పధ్నాలు గేళ్ళన్నానిండముందే ఒకసారే పుష్పవతి అయితరవాత

యాడాది పెళ్ళినా మళ్లా పెద్దమనిషికాకపోవటం, నాలుగుసార్లు పెద్దమనిషైతేగాని మొగుడిదగ్గరకి పోనీయరాదుట అయినా సరే శోభనం వేడుక చేసేసి మొగుడి దగ్గరకితోలేశారుట తన కూతురికి కాన్పులు మరీదగ్గరైనాయుట వర్ణించింది,

నా అల్లుడు అగహారీకుడు, నాజూకులు తెలియవు పెళ్లానికి కాన్పులు దగ్గరైనాయి. కొన్నాళ్లు పుట్టింటోయెడంగా వుంచు దామనే ఆలోచనేరాదు. యెద్దులాగవుంటాడు, హేలాలుండగానే సరా? నేను వెంకటేశ్వరునికి దణ్ణంపెట్టేదాన్ని నా కూతురుకి కడుపు రాకుండా వుంటే వెంకటేశా, నాతలనీలాలిస్తాను. దీన్ని మూడోనెలలోనే షట్టింటికి తెచ్చి పురుడు పోసి బిడ్డకు అయిదో నెలవచ్చేదాకా అట్టి పెట్టుకో వాల్సివస్తున్నది. పోనీ అని సరిపెట్టుకు పోతుంటే, ఇది వెళ్ళిపోయేదాకా అల్లుడూ వస్తూ వుంటాడు, మర్యాదల చెల్లించాలి, నాఅత్తవారూ వచ్చేవారు చెయ్యలేక హతమారిపోయేది. దీనికి వయసుమళ్లుతున్నది చేయలేకపోతున్నదనిగమనించసేలేదు కట్టుకున్న మొగుడు సుఖదుఃఖాలు కలగలిపింది.

తాను చదివే మేటర్‌కి ఆమెచెప్పేసోదికి పొంతనలేదు. అయినా ఆపదు అత్తగారు, ఇంటి సంగతులు పిల్లలుచిక్కిపోవటం, అంటుజాడ్యాలు పట్టుకోవటం వల్లిస్తున్నది కాస్త నూగారుతూ, సంతోషిస్తుంటే, పిల్లలకేదోపెట్టుకొస్తుంది. దాంతో చిక్కిశల్యమౌతారు. అభినయించగూడా చూసింది రేణుక.

మధ్యమధ్య నవ్వుతూ రేణుకవయస్సు లెక్కకట్టి నలభై నిండాయని తేల్చింది.

నీవనే బాగున్నది, నీకుకాన్పుల బాధవుండదు. అని వొంగనవ్వు నవ్వింది

రేణుకకి అనవ్వులో హేళన వినిపించింది, మళ్లా సోది కంటిన్యూచేసి లెక్కలువెసి, పేళ్లుమడిచి తనకొడుక్కి ముప్పై అయిదే నని తేల్చింది. అత్తగారు.

రేణుక నిగ్రహంచూపుతూ, మనస్సును కేంద్రీకలిస్తూ ఒంటిగంటవరకూ వేచిచూసి చూసింది. అత్తగారు బాగావిసి గించి, నొప్పించి, నువ్వుచదువుకో, నాకునిద్ర తూలుతున్నది నీచదువుకి భంగంకలిగించానేమో. అని ఆవలించి చిటికవేసి లేచిపోయింది.

రేణుక పుస్తకాలు మూసి లేచింది.

## 4

రేణుక గోద్రేజ్ బీరువా సర్దుతుండగా పట్టుచీర కింద బడింది. తీసింది, బయుట, స్టీలుగిన్నెలిచ్చి బట్టలు తీసుకుని వ్యాపారంచేసే అబ్బాయికూచుని ఉన్నాడు.

రేణుక అడిగిన అందమైన గుండ్రని డబ్బామూత వున్నాది బియ్యంపోసుకునేది యిస్తానంటాడు, రేణుక విచారంగా చూసింది, వెడ్డింగ్ జరుపుకుని, మారీడ్ లైఫ్‌లో అడుగు పెట్టినప్పుడుముచ్చటపడి కొనుక్కున్న పట్టచీర అది అచీరలో తానెంతోబావున్నాననని, దామోదరమేగాక తన ఫ్రెండ్సు గూడా అన్నారు అత్తాకోడలంచు పట్టుచీర అది చిరగలేదు. మెరుపుపోలేదు. చీరవంటికానించుకుని నిలువుటద్దాంలో చూను

కున్నది రేణుక. చేతులో పెట్టుకుని వీధిలోకెళ్లి గిన్నెలవాడి కిచ్చింది రేణుక.

ఆపాటికెల్లబ్బాయి మొహం మతాబీలాగా వెలిగింది. చిరిగిందెమోనని విప్పుతుండగా బ్లౌజ్ కిందబడింది.

ఇది వద్దులేండి, తీసుకోండి. అని అందిచాడు. వద్దు. తీసుకోను, అన్నది నిశ్చయంగా. వాడేమనుకున్నాడో, రేణుక అడిగిన డబ్బాగాక మరొకగిన్నె గూడా అందమైనది గూడా అందించాడు, తట్టా గుడ్డలూ నెత్తినపెట్టుకు వెళ్ళి పోయాడు.

ఆచీరవదిలినందుకు సంతోషించింది రేణుక అదికట్టుకుని ఫంక్షన్‌కి తయారైనప్పుడల్లా దామోదరం వేపువారు వచ్చి బాగానొప్పిస్తున్నారు. ఆచీర అచ్చిరాలేదని తలచింది. ఇం కొక్క పని వున్నాది దామోదరం వేపువారిని వదిలించుకునేం దుకు. ఇలా అనుకుంటూ, స్టీలుగిన్నె, డబ్బాతోలోపలి కెళ్లింది రేణుక.

5

దామోదరాన్ని జాయింట్ కలెక్టర్‌గా వేశారు, కాంప్‌వెళ్ళి వస్లుముగించుకుని. సర్యూట్‌చిసి యింటికి వచ్చాడు. జీప్ దిగాడు. తోలుపెట్టిబెడ్డింగ్, లగేజ్‌బాగ్ చిన్నదితెచ్చి వరం డాలో పెట్టాడు వెంటవచ్చిన ప్యూన్ డ్రైవరు దిగి సెల్యూట్ కొట్టాడు. ఇద్దరూజీప్‌నడిపిస్తూ వెళ్ళిపోయారు:

తలుపుకి కొత్తతాళం మాయనిది చూశాడు దామోదరం

అప్‌స్టేర్స్‌లో వున్న యింటియజమానురాలు వచ్చింది. తాళాల గుత్తీ డుప్లికేట్ గుత్తీ యిచ్చివెళ్ళింది,

తలుపుతీసి దామోదరం లోపలికెళ్ళాడు సామానుతనే లోపలికి తెచ్చిగోడవారగా పెట్టాడు, ఇల్లంతా శుభ్రంగావుంది సర్దివున్నది టేబిల్ మీద ఈగిల్‌ఫ్లాస్క్ దానిలో టీ సాసర్లో బిస్కెట్‌ప్యాకెట్ పక్కనే కప్పుసాసర్ దానిలో స్పూను. వెను కగా పూలవాజు ప్లాస్టిక్‌ది దానిలో కాగితపుపూలు ప్లాస్టిక్‌పూలు. దానికానుకుని తెల్లని కవర్ దాని మీద తనపేరు ఐయెయెస్, అని డిగ్రీ, పర్సనల్ అని వున్నది,

ఖూట్లూ సాక్సూ తీసి అవతలుంచాడు, టై తీశాడు, చొక్క వదులు చేసుకున్నాడు. ఫాన్‌వేసి సోఫాలో కూచున్నాడు మెల్లిగా కవరందుకుని వూడదీసి వుత్తరం తీసి చదివాడు,

డియర్ దామోదరం గారూ!

మొదట్లో మీరు కంటబడినప్పుడు, ఒక్కరేపన్నటు తోచింది. అలాకనబడింది. మీమాటలు గూడా అలాగే అర్థ మిచ్చాయి, యెవరినియెవరు కావాలను కున్నారు? అని ప్రశ్నించుకునేకన్న, అదిమోహమే, శరీరాకర్షణె అనుకుంటే సరిగ్గా సరిపోతుంది, మోహముచే పీడించబడేప్పుడు వేరేయేమీ గుర్తురాదు యెవరూ కనబడరు.

సరసాని కెవరేమన్నా యెవరన్నా వినగలను. పడగ లను సరసంలో మోటు సరసమని వున్నది. క్రొటిసిజమ్ వేరు తిట్టటంవేరు. అలా అన్నమాట. మీవారి కిష్టంలేని జీవితం స్వంతగా మొదలెట్టారుగనక, మీవేపు వారురారు అనుకున్నాను

అదీమిథ్యే పోనీవచ్చారు మర్యాదగా వుందామనుకుంటే, మీకు కాకావడుతూ సంతోషపెట్టే హక్కువారికి వుండచ్చుగాక, కాని నన్ను నొప్పించే హక్కులేదు వారికి, ముఖ్యంగా, నేను మీ కన్న పెద్దదాన్నయివుండీ, మిమ్మల్ని వంచించి మెడలు వంచి పెళ్లిచేసుకున్నానని అర్థమొచ్చేట్టు తేటతెలుగులో తెలియజెప్పారు పెద్దవాళ్లే. ఒకవేళ పిన్నవారు ఫ్రెండ్లీగా మర్యాదగా వున్నా, వారియెదుటే. వారికర్థమయేట్లే, దానితో మంచిగావుండక్కర్లేదని చెప్పారు. మరోబాధయేమనగా, వింటూ, చూస్తూవుండిగూడా మీరు వారివేపే మొగ్గుచూపారు. వడ్డించేవాడు మనవాడైతే అన్నట్లు వారికి లాభించింది.

మీకూ మంచి మాచ్ స్థిరపడబోతుండగా, నేను అడ్డుపడి అదిజరగకుండాచేశానుట. ఆసంబంధ ఆగిపోవటమేగాక, ఆ అమ్మాయికి పెళ్లికానేలేమట అలాగే అవివాహితగావున్నాదట, యెనిమిదేళ్లయినా సంతుకలగలేదనే కారణం చూసి విడాకులు పొందే అవకాశమున్నది. ఇంతకుముందటి పంబంధం అమ్మాయికి అప్పుడు ఇరవైయేళ్లే ఇప్పుడు ఇరవైయెనిమిదే. సంత తిచ్చే అవకాశమున్నది. మనకుసంతానం కలగకబోవటం లాభించింది. పిల్లలేమౌతారో, యెటువంటి యిబ్బందులకు లోనౌతారో అని మధనపడే యిబ్బంది లేదు.

మీ అదృష్టం! నేను థీసిస్‌పెట్టటం, నాకుడాక్టరేట్ రావటం గూడా ముగిసింది, సోషియా అజీవల్లలాభించింది. నన్నిప్పుడు ఉమన్స్‌వెల్‌పేర్ ఆఫీసర్‌గా తెలంగాణి జిల్లాకు వేశారు. యూ ఆర్ లకీ. నవ్వుతూ, హాస్యలాడుతూ మనం పెట్టిన విడాకుల పత్రాలు, పెండింగ్‌కాగానే, గడువు ముగియగానే విడాకులు వచ్చేస్తాయి. యెలాగూ విడిగావుండబోతున్నాము. కాంపెన్

సెషన్స్‌కింద నాకేమీ వద్దు అని వ్రాసియిచ్చాను. కోర్ట్‌లో అటెండయ్యే, అవసరం లేకుండా బోనెక్కక్కర్లేకుండా డైవోర్స్ యిప్పిస్తానని అడ్వొకేట్ విఠల్‌రావుగారు ప్రామిస్‌చేశారు.

పనిమనిషిని నేను మాన్పించలేదు, వంటకు పాత్రలు వున్నాయి, ఇబ్బందేమీవుండదు. ఇపుడు రాదలుచుకున్నవారు స్త్రీగావచ్చు. వుండదలచినన్నాళ్లుండచ్చు, నేనునాపాత చీరలిచ్చి తీసుకున్న స్టీలు పాత్రలు, నేను కొనుకున్న చీరలూ జాకట్లూ మాత్రం తీసికెళ్తున్నాను. వెడ్డింగ్ అనివర్సరీకి కొను కున్న చీర పట్టుచీర అత్తాకోడ లంచుది, వదిలేయానూలేక, తీసుకోనూలేక, గిన్నెలవాడికిచ్చేశాను.

మీరు మీవాళ్లు నిశ్చయించిన, మెచ్చినమ్మాయిని చేసుకుని, ఒకేలాయల్టీకలిగి నిశ్చింతగావుండాలని ఆశిస్తాను. ఆ అమ్మాయి మీఅందరికీ అనుకూలవతిగావాలని ఆశిస్తాను అపుడు వచ్చేబంధువులకి రెండునాల్కలతో పనిబడదు,

అదియీనాడు కాకపోయినా, మరికొన్నాళ్లకైనా మెరుపుపోయి మాసిపోయేదే గొప్పవ్యక్తుల జీవితచరిత్రలు చదివాను మీరూ చదివారేమో, బంధువులుకాకపోతే, అభిప్రాయభేదం కారణం కావచ్చు. అదీకాకపోతే పాదరసం వంటి మనస్సు తెచ్చిపెడుతుంది పరిస్థితిని.

సెలవ్

రేణుక

/•/•/